# సృష్టి మరియు పతనము

## ఆదికాండము 1:1-3

### పాఠము - 1

ఎలోహిం (elohiym(el-o-heem)) అను పదము, ఎలోవాహ (elowahh) అను పదము యొక్క బహు వచన రూపము. అది దేవుడు (God) అని ఇంగ్లీషులో తర్జుమాచేయబడినది. భూమి ఆకాశములను సృష్టించినప్పుడు, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్ముడు ఏకీభవించిట్లు (ఆదికాండము 1:1-3) లేఖనమందు చూడగలము.

దేవుడు భూమి ఆకాశములను సృష్టించాడని తెలుస్తున్నది. "ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను. చీకటి అగాధ జలముపైన కమ్మియుండెను, దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను. దేవుడు - "వెలుగు కమ్మని" పలుకగా "వెలుగు కలిగెను" అని ఆది. 1:1-3 చెప్పుచున్నది. యోహాను 1:1-3 నందు "ఆది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను" అని చెప్పబడినది. ఆరంభమును గూర్చి దేవుడు మానవునికి ఏది బయలుపరచాడో అది మాత్రమే మనకు తెలుసు. మేధావుల యొక్క సిద్ధాంతాలు పరిపూర్ణంగా రుజువుపరచబడలేదు మరియు అవి దేవుడు బయలుపరచబడిన దానికి వ్యతిరేకముగా ఉన్నవి.

సృష్టిని చేయడములో చివరి రోజున, అనగా ఆదికాండము 1:26-27 నందు ఇలాగున చెప్పబడినది. "దేవుడు - మన స్వరూపమందు మన పోలికచొప్పున నరులను చేయుదుము; వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను. దేవుని యొక్క మిగతా సృష్టికంటె ఇది భిన్నమైనది. ఎలాగంటే, మానవుని ఆయన స్వరూపములో, పోలికలో చేసాడు. కాని మానవుడు దేవుని యొక్క నికరమైన నఖలు కాదు. మానవుడు ఎలాగంటే రక్తమాంసములతో చేయబడ్డాడు కాని దేవుడు ఆత్మాస్వరూపిగా ఉన్నాడు.

దేవుడు తన సృష్టి అంతటి మధ్యలో మానవుని ఉంచి, దీనిని పాలించి

లోబరచుకోమని, పని చేయుమని మరియు దానిని గూర్చి జాగ్రత్త తీసుకోమని ఆదాముతో దేవుడు చెప్పాడు. మరియు "దేవుడైన యెహోవా ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను" ఆదికాండం 2:16-17.

"స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసుకొని తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చెను, అతడు కూడ తినెను" ఆదికాండము 3:6.

"ప్రతివాడు తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరుల కొల్పబడినవాడై శోధింపబడును; దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును" యాకోబు 1:14-15

ఆ పండు హవ్వకు, చూచుటకు రమ్యముగా కనబడినది మరియు తెలివి కలిగియుండుటకు కోరుకొన్నది కాని వారి అవిధేయత యొక్క పర్యవసానము, ఈ సంధర్భములో దాని పరిణామము వెంటనే జరిగినవి. కొన్ని సందర్భములలో దేవుని తీర్పును ఎదుర్కొనేటప్పుడు ఒకనికి ఆ పాపము కనబడును. వారు పరదైసు వంటి స్థలం ఏదేను నుండి వేరుచేయబడి కష్టము మరియు దుఃఖముండు చోటునకు అనగా భూమి మీదకు పంపబడ్డారు. ఈ మొదటి మనుష్యుల యొక్క ఆజ్ఞాతిక్రమము అనగా పాపమువలన మానవుని యొక్క పతనము ఆరంభమైనది. పండు తింటే నిశ్చయముగా చచ్చెదవని దేవుడు చెప్పిన మాటను బట్టి వారు పండు తినిన వెంటనే దేవుని పోలికలోని వారి ఆత్మ జీవమును కోల్పోయి మరణించారు. "అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు దీని చేసినందున పశువులన్నిటిలోను భూజంతువులన్నిటిలోను నీవు శపించబడినదానవై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రదుకు దినములన్నియు మన్ను తిందువు. మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును. నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను. ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను; వేదనలో పిల్లలను కందువు. నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును. అతడు నిన్ను ఏలునని చెప్పెను. ఆయన ఆదాముతో నీవు నీ భార్యమాట విని తినవద్దని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుక నీ

నిమిత్తము నేల శపింపబడియున్నది. ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తినిదువు. అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును; పొలములోని పంట తిందువు; నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు; ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను" ఆది. 3:14-19.

ఈ పాపము వలన ఆదాము, హవ్వ ఇద్దరు దేవుని నుండి వేరు చేయబడ్డారు మరియు దేవునితో తిరిగి సమాధానపరచబడు అవసరతలో ఉన్నారు. వారు సమాధాన పరచబడుటకు వారి యొక్క అవిధేయత వలన కలిగిన పాపమునకు పరిహారము ఒక పరిపూర్ణ బలి అవసరమైయుంది. కనుక మొదటి మానవుని యొక్క మొదట పాపము మానవాళికి శాపముగా మారినది మరియు మానవులందరు దేవునితో తిరిగి కలపబడుటకు ఒక పరిశుద్ధ పరిపూర్ణ బలియాగము అవసరమైయున్నది.

ప్రశ్నలు :

**1.** మంచి, చెడుల తెలివినిచ్చు వృక్షఫలములను తినవద్దని మాత్రమే దేవుడు ఆదామునకు సూచించాడు.

a. .............. అవును b. .............. కాదు

**2.** ఆదాము, అలాగుననే అతని ద్వారా, సృష్టించబడిన మానవులందరు

a. .............. సరిగ్గా దేవుని వంటివారు.

b. .............. ఊపిరి పీల్చుకొనే అన్ని జీవులు

c. .............. దేవుని యొక్క పోలికలో ఉన్నారు

**3.** మంచి,చెడుల తెలివినిచ్చు వృక్ష ఫలమును తినకూడదని హవ్వకు తెలియలేదు

a. .............. అవును b. .............. కాదు

**4.** తన స్వరూపములో సృష్టించబడిన మానవులు అవిధేయులైనప్పుడు దేవుడు వారియందు నొచ్చుకొనెను?

a. .............. అవును b. .............. కాదు

**5.** హవ్వ నిషేధించబడిన పండు తినమన్నప్పుడు, తన కొరకు ఆమెను దేవుడు నిర్మించినందున, ఆదామునకు మరొక మార్గములేకుండెను.

a. .............. అవును b. .............. కాదు

# ఆది మానవులు

## ఆదికాండము 4-6

## పాఠము - 2

### ఆదాము మరియు హవ్వ

"మంచి చెడుల తెలివినిచ్చు వృక్షఫలమును తినకూడదని దేవుడు వారికి ఇచ్చిన మొదటి ఆజ్ఞ. దేవుని సృష్టిలో మొదటి మానవులు ఆదాము-హవ్వలు. ఆ ఆజ్ఞను హవ్వ ఎరిగియుండియు కోరికలచేత ఈడ్వబడి ఆ పండును తిన్నది మరియు కొన్ని ఆదామునకు ఇచ్చినది, అతడు కూడ తిన్నాడు. సర్పము రూపములో ఉన్న అపవాది పాపము చేయునట్లు వారిని ప్రేరేపించినది. ఈ కార్యము ద్వారా జరిగిన వారి అవిధేయత వలన పరదైసు లాంటి ఏదేను తోటలో నుండి బయటకు గెంటి వేయబడడం మరియు వారి పాపము వలన ఇతర శోదన పరిణామాలను వారు అనుభవించారు. ఈ పరిణామాల కారణముగా దేవుని నుండి ఎడబాటు, కష్టము, మరియు మరణము జరిగినది.

మొదటి కుటుంబంలో వారికి జరిగిన అతిపెద్ద కష్టమేమంటే వారి మొదటి సంతానములోని కుమారులలో ఒకరైన కయీను, హేబేలును హత్య చేసి చంపివేయడము. హత్య చేయుటకు ముందుగానే కయీను హృదయము దైవికంగాను, పరిశుద్ధంగాను లేదని తెలుస్తుంది, మరియు పాపము ఉన్నట్లు కనబడుచున్నది. కయీను, హేబేలు ఇద్దరు దేవునికి అర్పణలు తెచ్చారు. హేబేలు అర్పణను దేవుడు లక్ష్యపెట్టాడు, కాని కయీను నందు పాపమున్నందు దేవుడు అతని అర్పణను లక్ష్యపెట్టలేదు అందుకు అతను చిన్నబుచ్చుకొని కోపపడ్డాడు.

### కయీను మరియు హేబేలు

హేబేలు, కయీను కంటే శ్రేష్టమైన బలి దేవునికి అర్పించెనని హెబ్రీ. 11:4 నందు చదువగలము. విధేయత మరియు ప్రేమలపై విశ్వాసము ఆధారముగా ఉన్నది. కనుక హేబేలు యొక్క క్రియ మరియు ప్రవర్తన దేవునికి ఇష్టమైనది. కాని కయీను యొక్క క్రియ మరియు ప్రవర్తన దేవునికి ఇష్టపడలేదు. కావున కయీను అర్పణ ఇచ్చినపుడు కయీనుతో, "నీవు సత్‌క్రియ చేసిన ఎడల తలఎత్తుకొనవా? సత్‌క్రియ

చేయనియెడల వాకిట పాపము పొంచియుండును; నీ యెడల దానికి వాంఛ కలుగును, నీవు దానిని ఏలుదువనెను" ఆదికాండము 4:7

కనుక కయీను అర్పించిన అర్పణ లేదా అతని యొక్క వైఖరి లేదా రెండూ అంగీకరించబడలేదని ఇక్కడ కనబడుచున్నది. అతనికి కలిగిన శ్రేష్టమైన దానిని అర్పించకయుండొచ్చు లేదా అనుమతించని దానిని అర్పించియుండొచ్చు లేదా కచ్చితమైన అర్పణ ఇచ్చియుండొచ్చు. కాని అతనిలో దేవునిపై ప్రేమలేని ప్రవర్తనతో దీనిని చేసియుండొచ్చు కనుక అది ఎలాంటి కార్యమైనా దేవుడు దానియందు ఆనందించలేదు. దేవుడు దానిని ఎందుకు అంగీకరించలేదో కయీనుకు తెలుసుంటుంది. దాని ఫలితమేమంటే, భూమి అతనికి ఫలము ఫలించలేదు మరియు అతను దేశదిమ్మరి అయినాడు. ఇదే అతనికి ఇవ్వబడిన శిక్ష.

## నోవాహు

నోవాహు తానున్న తరములో నీతిమంతుడు. రాబోయే జలప్రళయము నుండి నీతిమంతులైన ప్రజలను ఎలాగు రక్షించుకొనవలెనో దేవుడు నోవహుతో చెప్పాడు. ఓడను చేసికొమని చెప్పి ఇచ్చిన ఈ సూచనలు, కొలతలు అసాధారణమైనవి, కాని స్పష్టమైనది. ఒకే రకమైన కొయ్యతో చేయబడి, చాలా పొడువు, వెడల్పు మరియు ఎత్తు కలిగి, ఒకే కిటికి మరియు ఒకే తలుపు కలిగియున్న ఒక్క ఓడ అతనిని మరియు అతని కుటుంబమును ఎలాగు కాపాడునని నోవాహు దేవున్ని అడిగియుంటాడు. అయినను వెంటనే అదే కొలతలు సూచనలతో ఓడ కట్టుటకు అతను మొదలుపెట్టాడు. తన తరములోని ప్రజలతో వారి తిరుగుబాటుతత్వాన్ని మరియు పాపముతో కూడిన జీవిత శైలిని గూర్చి నోవాహు వారిని హెచ్చరించినట్లు హెబ్రి. 11:7 నందు మనము ఇలా చదువగలము. "విశ్వాసమునుబట్టి నోవాహు అది వరకు చూడని సంగతులను గూర్చి దేవునిచేత హెచ్చరింపబడి భయభక్తులు గలవాడై, తన యింటివారి రక్షణ కొరకు ఒక ఓడను సిద్ధముచేసెను; అందువలన అతడు లోకము మీద నేరస్థాపనచేసి విశ్వాసమునుబట్టి కలిగి నీతికి వారసుడాయెను".

బైబిలు నందు మొదట పుస్తకములోని కేవలము ఐదు అధ్యాయములలోనే మూడు సందర్భములలో వారి సొంత ఆలోచనలను కల్పించుకొని దేవుని ఆజ్ఞలకు అవిధేయులైన ప్రజలను, మూడు సంఘటనలలో చూడగలము, ఒకరు తమను

తెలివిమంతులుగా చేసుకొనుటకు ఏదో అవసరమని, అది వారి కన్నులకు రమ్యముగా కనబడిన దానిని ఆశించి దేవునికి అవిధేయులైనారు. మరొకరు, దేవునిని ఆరాధించుటలో దేవునికి ఇష్టమైన దానిని అర్పించకుండా అవిధేయుడైనాడు, మరొక సమూహము వారి హృదయ తలంపులన్ని చెడ్డవిగా చేసుకొని అవిధేయులైనారు. ప్రతి సందర్భములోనూ దేవుడు వారి చెడ్డ క్రియలయందు ఇష్టపడక తన కచ్చితమైన మాటతో వారి క్రియలకు వ్యతిరేకముగా తీర్పు చెప్పాడు. సృష్టికర్త, యదార్థవంతుడైన దేవుడు వారి క్రియలకు తగిన ~~ఈ~~ పరిణామాలను కలుగజేసాడు.

ప్రశ్నలు :

1. కయీను అర్పణలు దేవుడు అంగీకరించలేదు.
   a. .............. జంతు బలులకంటే పంటలో నుండి ఫలములు అర్పించాడు.
   b. .............. కయీను లోబడలేదు మరియు అర్పించుటలో పాపము చేసాడు
   c. .............. మంచివాటిని తన కొరకు ఉంచుకొన్నాడు
   d. .............. ఇది బహిర్గతం చేయలేదు.

2. నోవాహు దేవుని ప్రణాళికతో తన సొంత ఆలోచనలను చేర్చకుండా అనుసరించాడు?
   a. .............. అవును b. .............. కాదు

3. నోవాహు విశ్వాసము దేనిపై ఆధారపడినది.
   a. .............. దేవుడేమి కోరుకున్నాడో దానికోసము తన ఆలోచనలు
   b. .............. దేవుడేమి కోరుకున్నాడో ఇతరుల నుండి అభిప్రాయాలు.
   c. .............. దేవుడేమి కావాలని చెప్పాడో ఆ దేవుని జ్ఞానము.

4. తన స్వరూపములో సృష్టించబడిన మనుష్యులు పాపము చేసినప్పుడు దేవుడు నొచ్చుకొన్నాడు.
   a. .............. అవును b. .............. కాదు

5. దేవునికి అవిధేయులై తిరుగబడిన వారికి ఫలితము ఏమి కలుగదు.
   a. .............. అవును b. .............. కాదు

# వారి ఎంపిక

## ఆదికాండము 7-10

## పాఠము - 3

నోవాహు దేవునికి లోబడిన ఒక నీతిమంతుడు. జలప్రళయము నుండి మానవ జాతిని రక్షించుటకు విశ్వాసముతో ఒక ఓడను నిర్మించాడు. ఓడ నిర్మించిన తర్వాత నోవాహు, అతని కుటుంబము ఓడలోనికి ప్రవేశించారు మరియు జీవము కలిగిన ప్రతి జంతువు ఓడలోనికి వచ్చునట్లు దేవుడు నడిపించాడు. తర్వాత ఆకాశపు తూములను విప్పి మహాగాధ జలములను భూమి మీదకు కురిపించాడు, మహా జలప్రళయం వచ్చినది. దేవుడు ఓడ తలుపులు మూసి ఓడలోనున్న నోవాహు కుటుంబంను తప్ప, సర్వసృష్టిని జలప్రళయములో దేవుడు నాశనం చేసాడు. దినములు, నెలలు తర్వాత జలములు తగ్గినవి. అప్పుడు నోవాహు, అతని కుటుంబము మరియు సమస్త జంతువులు ఓడలో నుండి బయటకు వచ్చారు.

అప్పుడు నోవాహు ఒక బలిపీఠము కట్టి, బలి అర్పించి దేవుని ఆరాధించాడు. ఈ అర్పణ యందు దేవుడు సంతోషించాడు. "అప్పుడు యెహోవా ఇంపైన సువాసన నాఘ్రాణించి ఇక మీదట నరులనుబట్టి భూమిని మరల శపించెను. ఎందుకనగా నరుల హృదయాలోచన వారి బాల్యమునుండి చెడ్డది. నేనిప్పుడు చేసిన ప్రకారముగా ఇకను సమస్త జీవులను సంహరింపను. భూమి నిలచియున్నంత వరకు వెదకాలము కోతకాలము శీతోష్ణములును వేసవి శీతాకాలములును రాత్రింబగళ్ళును ఉండక మానవని తన హృదయములో అనుకొనెను" ఆది 8:21-22.

దేవుడు ఆ నోవాహుతో కొన్ని సూచనలు, ఆజ్ఞలను కూడా ఇచ్చాడు. ఆదికాండము 9:3-7 :

A. ప్రాణముగల సమస్త చరములు మీకు ఆహారమగును.

B. పచ్చని కూర మొక్కలనిచ్చినట్లు అన్నిటిని మీకిచ్చియున్నాను.

C. మాంసమును దాని రక్తముతో మీరు తినకూడదు, రక్తమే దాని ప్రాణము.

D. మరియు మీకు ప్రాణమైన మీ రక్తమును గూర్చి విచారణ చేయుదును, దాని గూర్చి ప్రతి జంతువును నరులను విచారణ చేయుదును; ప్రతి నరుని ప్రాణమును గూర్చి వాని సహోదరుని విచారణ చేయుదును.

E. నరుని రక్తమును చిందించువాని రక్తము నరునివలననే చిందింపబడును; ఏలయనగా దేవుడు తన స్వరూపమందు నరుని చేసెను.

F. మీరు ఫలించి అభివృద్ధి నొందుడి; మీరు భూమి మీద సమృద్ధిగా సంతానము కని విస్తరించుడని వారితో చెప్పెను.

అప్పుడు దేవుడు నోవాహు మరియు సమస్త జీవులతో ఒక నిబంధన చేసాడు.

నోవాహు తర్వాత తన సంతానములోని హాము తన సహోదరులకు బానిస అగునట్లు, తండ్రి ఎడల అమర్యాదగ నడిచినందున శపించబడ్డాడు, ఇలా పాపము మరలా తలుపు తట్టింది. రోమా. 1:28-32 నందు ఇలా చెప్పబడింది. "మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లకపోయిరి గనుక చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్టమనస్సుకు వారినప్పగించెను. అట్టివారు సమస్తమైన దుర్నీతిచేతను, దుష్టత్వము చేతను, లోభముచేతను, ఈర్ష్యచేతను నిండుకొని, మత్సరము నరహత్య కలహము వైరమనువాటితో నిండినవారై కొండెగాండ్రును అపవాదకులును, దేవద్వేషులును, హింసకులును, అహంకారులును, బింకములాడువారును, చెడ్డవాటిని కల్పించువారును, తల్లిదండ్రులకు అవిధేయులును, అవివేకులును, మాట తప్పువారును అనురాగరహితులును, నిర్దయులునైరి. ఇట్టి కార్యములను అభ్యసించువారు మరణమునకు తగినవారు అను దేవుని న్యాయవిధిని వారు బాగుగ ఎరిగియుండియు, వాటిని చేయుచున్నారు. ఇది మాత్రమే గాక వాటిని అభ్యసించువారితో సంతోషముగా సమ్మతించుచున్నారు."

నోవాహు యొక్క కాలమునకు మరియు నేటి మన పరిస్థితులకు క్రింది పోలికలను గమనించగలము.

A. ఆ ప్రజలు పాపములో ఉన్నారు మరియు మనము కూడ పాపులము - రోమా 3:23 "అందరు పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు".

B. వారు పాపము వలన మరణించబోతున్నారు మరియు మనము కూడా - యోహాను 8:24ఎ "మీ పాపములలోనేయుండి మీరు చనిపోదురని మీతో చెప్పితిని".

C. నీతిమంతులు కాపాడబడుటకు ఏమి చేయవలెనో నోవాహు చెప్పాడు మరియు మనకు కూడా చెప్పబడియున్నది. యోహాను 8:24బి "నేను ఆయనని

మీరు విశ్వసించని ఎడల మీరు మీ పాపములలోనేయుండి చనిపోవుదురని వారితో చెప్పెను."

D. నోవాహు కాలములో ఉన్నవారందరు జలప్రళయము నుండి రక్షింపబడుటకు ఎన్నుకోవడానికి ఒక అవకాశముండినది మరియు ఎంచుకొనుటకు మనకు కూడా ఒక అవకాశము ఉన్నది. 2 కొరింథి. 6:2బి "ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనూకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము".

## ప్రశ్నలు :

1. దేవుని మాటను అనుసరించి ఓడను కట్టడము మరియు మానవ జాతిని కాపాడినందున నోవాహు నీతిమంతుడుగా తీర్చబడ్డాడు

   a. ............. అవును   b. ............. కాదు

2. ఒకని రక్షణకు అంగీకరించబడుటకు అనుకూల సమయము

   a. ............. ఒకని క్రూరత్వము పాతిపెట్టిన తర్వాత

   b. ............. కుటుంబము పని కంటే సమయం అంత గొప్పది కాదు.

   c. ............. మరొక సమయము కాదు, ఇప్పుడే అనుకూల సమయము

3. నోవాహు దేవునిని ఆరాధించిన తర్వాత, ఇక ఎన్నటికిని జీవరాసులన్నిటి మరలా నీటితో నాశనము చేయనని దేవుడు వాగ్దానము చేసాడు.

   a. ............. అవును   b. ............. కాదు

4. ఓడను కట్టుటకు దేవుడు చూపించిన కొలతలను మాత్రమే నోవాహు అనుసరించాడు.

   a. ............. అవును   b. ............. కాదు

5. యేసును క్రీస్తుని విశ్వసించనివారు వారి పాపములలోనే ఉండి నశించిపోవుదురు.

   a. ............. అవును   b. ............. కాదు

# నిబంధన

## ఆదికాండము 12-17

## పాటము - 4

దేవునికి లోబడుటకంటే వారి సొంత కోరికలచేత ఈడ్వబడుటకు ఆదాము, హవ్వలకు శోధన ఎదురైన తర్వాత జలప్రళయమునకు రెండు వందల తొంబై సంవత్సరముల తర్వాత మరియు రాతి పలకల మీద ఆజ్ఞలను దేవుడు మోషేకు ఇచ్చిన కాలమునకు కొన్ని వందల సంవత్సరములకు ముందు, తెరహు అబ్రాహామును కన్నాడు. అబ్రహాము పెద్దవాడైన తర్వాత దేవుడు అబ్రాహాముతో ఒక వాగ్దానము ఇలా చేసాడు, "యెహోవా - నీవు లేచి నీ దేశము నుండియు నీ బంధువుల యొద్ద నుండియు నీ తండ్రి యింట నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము. నిన్ను గొప్పజనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను, నిన్ను దూషించువారిని శపించెదను; భూమి యొక్క సమస్త వంశములు నీ యందు ఆశీర్వదించబడునని అబ్రాముతో అన్నారు. (ఆదికాండము 12:1-3). దేవుడు అబ్రాము పేరును అబ్రహాముగా మార్చి తన నిబంధనను స్థిరపరచినాడు.

హెబ్రి. 11 నందు మనము ఇలా చదవగలము. "అబ్రాహాము పిలువబడినపుడు విశ్వాసమును బట్టి ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలువెళ్ళెను. మరియు ఎక్కడికి వెళ్ళవలెనో అది ఎరుగక బయలువెళ్ళెను. విశ్వాసమును బట్టి అతడును, అతనితో ఆ వాగ్దానమునకు సమానవారసులైన ఇస్సాకు, యాకోబు అనువారును, గుడారములలో నివసించుచు, అన్యుల దేశములో ఉన్నట్టుగా వాగ్దత్త దేశములో పరవాసులైరి. ఏలయనగా దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునైయున్నాడో, పునాదులుగల ఆ పట్టణము కొరకు అబ్రహాము ఎదురు చూచుచుండెను" (వచ. 8-10). అబ్రాహాముతో చేసిన నిబంధన ఒక్క జాతి ప్రజలతో కాక సర్వమానవాళితో చేయబడినదని స్పష్టముగా గుర్తుంచుకొనవలెను.

దేవుడు అబ్రాహాముతో మరియు అతని భార్య శారతో, అనేకమంది

సంతానమును ఇస్తానని వాగ్దానము చేసినపుడు వారికి పిల్లలు లేరు. ఒక కుమారుని గూర్చిన దేవుని వాగ్దానము నెరవేరేలోగా వారు సహనమును కోల్పోయారు. అనగా మనుష్యరీతిగా ఆలోచిస్తే, వారు ఆ విషయమును వారి చేతుల్లోనికి తీసుకొని పరిష్కరించాలనుకొన్నారు. అసహనముతో వారు చేసిన ఈ కార్యము వలననే ఆ తర్వాత కాలములో ఇష్మాయేలు అను తన మొదటి కుమారుడు, అనగా శార యొక్క దాసికి జన్మించిన వాని సంతానమునకు, మరియు వాగ్దాన కుమారుడైన ఇస్సాకు సంతానమునకు కలహములు కలిగినవి. నేటికిని ఆ కలహములు కొనసాగుచున్నవి. పిల్లలను కనడము అబ్రాహాము, శారాల దేహములకు అసాధ్యమగునంత వరకు దేవుడు వేచియుండినాడు, మరి అప్పుడు వారు ఒక కుమారుని కనడము జరిగినది అంటే అది నేరుగా దేవుని యొక్క వాగ్దాన మరియు వారి విశ్వాసము వలన కలిగిన ఫలితమనడములో సందేహము లేదు. హెబ్రి. 11:11-12.

అబ్రహాము అనేక జనములకు తండ్రి మరియు విశ్వాసులకు తండ్రి అని పిలువబడునప్పటికి, అతను పాపము లేనివాడు కాదు. ఒకటికంటే ఎక్కువ సార్లు అతను అబద్ధమాడాడు. కాని అతను దేవుని చేత కనుగొనబడినపుడు అతను మారుమనస్సు పొంది. తన విశ్వాసమును, నమ్మకము దేవుని మీద ఉంచాడు. విశ్వసించు వారినందరిని విడుదల చేయుటకు అబ్రాహాము సంతానము నుండి, అనగా ఇస్సాకు మరియు యాకోబుల నుండి ఒక రక్షకుడు వచ్చుట మార్గ మేర్పర్చబడినది. అన్ని జనములలోను మరియు జాతులలోను జరుగుచున్నట్లే, దేవుని యందు విశ్వసించి లోబడిన వారికి ఆశీర్వాదమును మరియు ఎదురాడువారు, అవిధేయులైన వారిని శిక్షించడములో ఆశ్చర్యము లేదు. దేవుడు అబ్రహాముతో చేసిన నిబంధన మనకు క్రీస్తునందు నెరవేరుచున్నవి. మనము క్రీస్తునందు విశ్వాముంచి లోబడినవారు రక్షణ పొందుట ద్వారా అబ్రహామునకు ఇచ్చిన వాగ్దాన వారసులమై యున్నాము.

"అబ్రాము తొంబది తొమ్మిది యేండ్లవాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై -- నేను సర్వశక్తిగల దేవుడను; నా సన్నిధిలో నడుచుచూ నిందారహితుడవైయుండుము. నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను" (ఆదికాండము 17:1-2). మగపిల్లలందరికి సున్నతి చేయమని దేవుడు చెప్పిన ఆజ్ఞకు అబ్రహాము

లోబడుటచేత ఈ నిబంధన స్థిరపరచబడినది. మోషేకు ధర్మశాస్త్రము ఇవ్వక ముందు అనేక వందల సంవత్సరములకు పూర్వము అనగా అబ్రాము, శారాలకు పిల్లలు కలుగక ముందు ఇది జరిగినది. ఒక సంవత్సరము తర్వాత, ఇస్సాకు పుట్టినప్పుడు ఆ నిబంధన ప్రకారముగా, ఎనిమిదోవ దినమున అబ్రహాము అతనికి సున్నతి చేసాడు. దేవునికి అబ్రహామునకు మధ్య ఉన్న ఈ సంబంధము దేనిని సూచిస్తున్నది? మొదటగా, దేవుడు విశ్వాసమును, విధేయతను కోరుచున్నాడు. అబ్రాహాము యొక్క విశ్వాసము ద్వారా, మానవుడు తనతో సమాధానపరచబడే మార్గమును దేవుడు ఆరంభించాడు. మానవులందరి పాపముల కొరకు నజరేయుడైన యేసు పరిపూర్ణ విశ్వాస విధేయతతో తనను తాను మహిమగల బలియాగముగా అర్పించుకొను కాలము వరకు అది బయలుపర్చబడలేదు. దేవుడు అబ్రహాముతో చేసిన వాగ్దానమునకు కొనసాగింపుగా విశ్వాసము వెల్లడి కాకమునుపు చరిత్ర జరిగినది. అబ్రహామునకు అతని సంతానమునకు వాగ్దానములు చేయబడెను. ఆ సంతానము క్రీస్తు. ఆ ప్రకారము మనము క్రీస్తునందు ఉన్నట్లైతే మనము కూడ అబ్రహాము సంతానముగా పిలువబడుదుము.

## అబ్రహాముతో దేవుడు చేసిన వాగ్దానములు

మొదటిది, సంతానమును గూర్చిన వాగ్దానము. అది ఇస్సాకు ద్వారానే అనగా అబ్రహాము యొక్క మొదటి సంతానము ద్వారానే మొదలైంది. నిబంధన కొనసాగించబడునుగాని, ఇష్మాయేలు ద్వారా కాదు.

రెండవది, కనాను గూర్చినది : 'నీవు లేచి నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము' అని దేవుడు అబ్రహాముతో చెప్పగా అబ్రహాము కనాను దేశమునకు వచ్చెను. అప్పుడు దేవుడు అబ్రహాముతో "నీ సంతానమునకు ఈ దేశమును ఇచ్చెదనని" వాగ్దానము చేసాడు. అబ్రహాము సంతానము ఈ దేశమును పొందుటకు ఐగుప్తు నందు 400 వందల సంవత్సరాలు బానిసత్వములో ఉండి, విడుదల పొంది నలభై సంవత్సరాలు అరణ్య ప్రయాణము తరువాత మిగిలిన ఇశ్రాయేలీయుల సంతానమునకు కనాను అనగా వాగ్దాన దేశము అప్పగించబడినది. అదే విధముగా దేవునితో మనము తిరిగి పునరుద్దరించబడుటకు కూడా ఇలాంటి ప్రయత్నమే నిజమైనది. దేవుడు మన మీద కనికరమును చూపి, తన కుమారుని పంపి, ఆయనను

పరిపూర్ణ బలియాగముగా మనకొరకు, శిలువపై అర్పించాడు. మానవులు దేవునితో సమాధానపరచుకొనుటకు ఇది కాక మరొక మార్గము, అవకాశము లేదు. అది దేవుని వాక్యము నందు,అనగా సమాధాన సందేశము నందు విశ్వాసము ఉంచి, దానికి విధేయులగుటచేత మనకు కూడా దేవునితో సమాధానము కలుగును.

## ప్రశ్నలు :

1. అతని సంతానము మానవాళినందరిని ఆశీర్వదించునని అబ్రహామునకు దేవుడు చేసిన వాగ్దనము ఇవ్వబడినది.
   a. .............. పది ఆజ్ఞలు ఇవ్వబడిన తర్వాత
   b. .............. ఇస్సాకును అబ్రహాము బలి ఇచ్చునప్పుడు
   c. .............. సున్నతిని కోరక ముందు మరియు కనాను చేరక ముందు

2. ఇశ్రాయేలీయులతో వాగ్దానము చేయబడిన అనేక వందల సంవత్సరములకు ముందు, అనగా అబ్రహాముతో దేవుడు వాగ్దానము చేసినప్పుడు, అది దేవుని మీద అబ్రహాము నమ్మకముంచుటకు చూపిన ఇష్టముపైనే ఆధారపడి యున్నది.
   a. .............. అవును b. .............. కాదు

3. అబ్రహాము మరియు ఇస్సాకులకు దేవుని యందున్న విశ్వాసము మరియు విధేయతలను బట్టి దేవుడు ఇస్సాకు యొక్క భౌతిక జీవితము కష్టమైనది.
   a. .............. అవును b. .............. కాదు

4. దేవుడు అబ్రహాముతో చేసిన నిబంధనలోని రెండు వాగ్దానములు
   a. .............. సంతానము మరియు సంపద
   b. .............. సంతానము మరియు దేశము
   c. .............. ఐశ్వర్యము మరియు జ్ఞానము

5. దేవుడు తన వాగ్దానములను నెరవేర్చువాడు.
   a. .............. అవును b. .............. కాదు

# భారమైన పాపము

**ఆదికాండము 18-19**

**పాఠము - 5**

లోతు మరియు అబ్రహాముల యొక్క సేవకుల మధ్య కలహముల ఏర్పడిన కారణముగా తనకు నచ్చిన భూమిని ఎన్నుకోమని అబ్రహాము, తన సహోదరుని కుమారుడైన లోతునకు చెప్పాడు. లోతు సొదొమ పట్టణ దగ్గర ప్రాంతములను ఎన్నుకొనగా మిగిలిన ప్రాంతమును అబ్రహాము తీసుకొన్నాడు. సొద్దోమ పట్టణములోని ప్రజలను గూర్చి దేవుడు ఇలా చెప్పాడు. "మరియు యెహోవా - సొదొమ గొమొఱ్ఱాలను గూర్చిన మొర గొప్పది వాటి పాపము బహుభారమైనది గనుక; నేను దిగిపోయి నా యొద్దకు వచ్చిన ఆ మొర చొప్పుననే వారు సంపూర్ణముగా చేసిరోలేదోచూచెదను;చేయనియెడల నేను తెలిసికొందుననెను"(ఆదికాండము18:20). ఆ పట్టణమంతా చెడిపోయి యుండెను కనుక దేవుడు సొదొమ గొమొఱ్ఱ ప్రాంతమును నాశనము చేయుటకు దేవదూతలను పంపుటకు ముందు, నీతిమంతులెవరైనా అక్కడ నివసిస్తున్నట్లైతే సొదొమను కాపాడుటకు దేవునితో వాజ్యమాడినపుడు అబ్రహాముతో దేవుడు తన ప్రణాళికను ముందుగా తెలియజేసాడు. కాని అక్కడ చాలా కొద్దిమంది మాత్రమే ఉన్నారు. కావున ఆ దేవ దూతలు మనుష్యుల రూపములో సాయంత్రకాలమున పట్టణపు గవిని ద్వారా సొదొమ పట్టణములోనికి ప్రవేశించారు. లోతు ఆ మనుష్యులను చూచినపుడు వారిని ఎదుర్కొని బలవంతము చేసినందున వారు అతని కాపుదలలో అతని ఇంటిలోనికి ప్రవేశించారు. లోతు ఆ దేవదూతలకు తనది కాని పరదేశములో ఆతిధ్యము ఇచ్చాడు మరియు పరిచర్య చేసాడు. ఆ పట్టణస్థుల యొక్క దుష్టత్వములో అతను కలువలేదు, కావున ఆ దూతలు అతనిని అతని ఇంటివారిని ఆ శిక్షలో నుండి కాపాడారు.

సొదొమ పట్టణము యొక్క దుష్టత్వమును క్రింది లేఖనములో చూడవచ్చు. "వారు పండుకొనక ముందు ఆ పట్టణస్తులు, అనగా సొదొమ మనుష్యులు, బాలురును, వృద్ధులును, ప్రజలందరును నలుదిక్కుల నుండి కూడివచ్చి ఆ యిల్లు చుట్టివేసి; లోతును పిలిచి - ఈ రాత్రి నీ యొద్దకు వచ్చిన మనుష్యులు ఎక్కడ? మేము వారిని కూడునట్లు మా యొద్దకు వారిని వెలుపలికి తీసుకొనిమ్మని అతనితో

చెప్పగా లోతు వెలుపల ద్వారము నొద్దనున్న వారి దగ్గరకు వెళ్ళి తన వెనుక తలుపువేసి - అన్నలారా, ఇంత పాతకము కట్టుకొనకుడి; ఇదిగో పురుషుని కూడని యిద్దరు కుమార్తెలను నాకున్నారు. సెలవైతే వారిని మీ యొద్దకు వెలుపలికి తీసికొని వచ్చెదను. వారిని మీ మనస్సుకు వచ్చినట్లు చేయుడి. ఈ మనుష్యులు నా యింటి నీడకు వచ్చియున్నారు గనుక వారిని మీరేమి చేయకూడదని చెప్పినప్పుడు వారు - నీవు అవతలికి పొమ్మనిరి. మరియు వారు - వీడెవడో మనలోనికి పరదేశిగావచ్చి తీర్పరిగా నుండ చూచుచున్నాడు; కాగా వారికంటె నీకు ఎక్కువ కీడు చేసెదమని చెప్పి లోతు అను ఆ మనుష్యుని మీద దొమ్మిగాపడి తలుపు పగలుగొట్టుటకు సమీపించిరి. అయితే ఆ మనుష్యులు తమ చేతులు చాపి లోతును ఇంటిలోపలికి తమ యొద్దకు తీసుకొని తలుపు వేసిరి" (ఆదికాండము 19:4-10).

ఆ దేవదూతలు, వారు వచ్చిన ఉద్దేశ్యమును లోతునకు వివరించారు. కనుక "తెల్లవారినప్పుడు ఆ దూతలు లోతును త్వరపెట్టి, లెమ్ము; ఈ ఊరి దోషశిక్షలో నశించిపోకుండ నీ భార్యను ఇక్కడనున్న నీ యిద్దరు కుమార్తెలను తీసుకొని రమ్మని చెప్పిరి" . . . . "లోతు సోయరుకు వచ్చినప్పుడు ఆ దేశమున సూర్యుడు ఉదయించెను. అప్పుడు యెహోవా సొదొమ మీదను గొమొఱ్ఱ మీదను యెహోవా యొద్ద నుండి గంధకమును అగ్ని ఆకాశము నుండి కురిపించి; ఆ పట్టణములలో నివసించిన వారినందరిని, నేల మొలకలను నాశనము చేసెను" ఆదికాండము 19:15, 23-25.

ఆరంభంలో దేవుడు ఆదాము, హవ్వలను వారి యొక్క అవిధేయత వలన ఏదేను తోటలో నుండి గెంటివేశాడు మరియు నోవాహు, అతని కుటుంబము మరియు సమకూర్చబడిన జంతువులు తప్ప, మిగిలిన ప్రజలందరిని, వారి దుష్టమనస్సు, చెడు హృదయమును బట్టి దేవుడు నీటితో వారిని నాశనము చేసాడు. మరి ఇప్పుడు సొదొమను వారి భయంకరమైన పాపము వలన వారిని అగ్ని చేత నాశనము చేసాడు. అవిధేయులు మరియు దుష్టహృదయులు దేవునిచేత సంహరించబడుదురు మరియు అట్టివాటిని చేయువారందరు కూడా, వారి అవిధేయత, దుష్టత్వము నుండి వెనుకకు తిరుగపోతే దేవుడు వారిని కూడా నాశనము చేసాడని రుజువు పరచుచున్నది. కనుక పాపములలో యుండిన యెడల నశించుదురని యేసు చెప్పాడు. మరియు భారమైన పాపముల నుండి మనము విడుదల పొందవలెను.

ప్రశ్నలు :

1. ఎలాంటి పాపము గొప్పగా కనబడినందున దేవుడు సొదోమను నాశనము చేయాలని నిర్ణయించాడు.
   a. .............. భారమైన పాపము
   b. .............. దయ్యములను ఆరాధించడము
   c. .............. స్వలింగ సంపర్గము

2. యోర్దానుకు తూర్పునున్న ప్రాంతమును లోతు ఎన్నుకొనుటకు కారణమేమి?
   a. .............. సొదోమ గొమొర్ర ప్రాంతంలోని పట్టణ జీవితమును
   b. .............. కలహము కొనసాగుతూనే ఉంటున్నందున అతను అబ్రహామునకు దూరముగా ఉండాలనుకున్నాడు.
   c. .............. ఆ ప్రాంతమంతా చాలా మంచిదిగా కనబడినది.
   d. .............. బైబిలు గ్రంధములో చెప్పలేదు.

3. దేవుని యెడల అవిధేయత వలన కలిగిన పాపము.
   a. .............. ఏదేను తోటయందు
   b. .............. నోవాహు కాలములోని ప్రజలలో
   c. .............. సొదోమ మరియు గొమొర్ర పట్టణములో
   d. .............. పైవన్నీ

4. లోతును దర్శించిన దేవదూత (మనుష్యులు)లను నాశనము చేయుటకు ప్రయత్నించిన సొదోమ గొమొర్ర ప్రాంత పురుషులను మాత్రమే నాశనమైనారు.
   a. .............. అవును b. .............. కాదు

5. సొదోమ మరియు గొమొర్ర పట్టణాలలో నివసిస్తున్న నీతిమంతులను రక్షించుటకు అబ్రహాము దేవునితో వాదించాడు.
   a. .............. అవును b. .............. కాదు

# బానిసత్వము

## నిర్గమకాండము 1-12

## పాఠము - 6

అబ్రహాము, కల్దీయుల పట్టణమైన ఊరులో నివసిస్తున్నపుడు, తాను చూపించు దూరదేశమునకు వెళ్ళుటకు దేవుడు అతనిని పిలిచాడు. అప్పుడు అతడు ఉండటానికి అతనికి ఒక గృహము కూడ లేదు; కాని అతని సంతానము ఒక దినమున వాగ్దాన దేశమును వారసత్వ గృహముగా పొందబోవుచున్నారు. చరిత్రలో కొంతకాలము తర్వాత అబ్రహాము సంతానము ఐగుప్తు దేశములో బానిసలైనారు. దేవుడు మోషే ద్వారా వారిని బానిసత్వము నుండి విడుదల చేసి, వాగ్దాన వారసత్వ దేశమునకు, అనగా అబ్రహాము ఎదురుచూచిన దేశమునకు వెళ్ళుటకు నడిపించాడు. పాపమనే బానిసత్వములో భూమి మీద నివసిస్తున్న మన జీవితమునకు ఇది సాదృశ్యముగా ఉన్నది. దేవుడు క్రీస్తు ద్వారా మనలను పాపమనే బానిసత్వము నుండి విడుదల చేసి పరలోక గృహమునకు నడిపించుచున్నాడు.

యాకోబు కుమారులు వారి యొక్క చిన్న తమ్ముడైన యోసేపు ఎడల దురుద్దేశముతో వారు చేసిన కార్యము, అనగా అతనిని వారు, అబ్రహాము మరొక కుమారుని సంతాన ప్రజలైన ఇష్మాయేలీయులకు అమ్మివేయడము జరిగిన తరువాత ఆ దూరదేశమైన, ఐగుప్తునకు వీరి ప్రయాణము, మొదలైంది. ఒక సాధారణమైన బానిసగా వారు అతనిని అమ్మివేసారు, ఒక క్రూర మృగము యోసేపును చంపివేసినదని అబద్దము చెప్పి, వారి తండ్రి యాకోబును మోసము చేసారు. గుర్తుంచుకోండి; తండ్రి దగ్గర ఆశీర్వాదము పొందుటకు యాకోబు కూడా తన తండ్రిని మోసము చేసాడు. ఐగుప్తులో యోసేపు విశ్వాసములో స్థిరముగా ఉన్నాడు మరియు అబ్రహాము యొక్క సంతానము నుండి ఒక గొప్ప జనమును సృష్టించుటకు దేవుడు యోసేపును ఉపయోగించుకున్నాడు. ఇలా యోసేపు ద్వారా ఐగుప్తులో ప్రవేశించిన ఇశ్రాయేలీయులు నిజమైన దేవున్ని కాకుండా సృష్టిని ఆరాధించే ప్రజల మధ్య అనేక సంవత్సరముల బానిసలుగా ఉన్నారు.

ఇలా ఐగుప్తులో 400 సంవత్సరముల బానిసత్వము తర్వాత మోషే జన్మించడము జరిగినది. మగపిల్లలను చంపుటకు ఫరో యొక్క ఆజ్ఞకు భయపడి

మోషే తల్లిదండ్రులు తమ బిడ్డను ఫరో నుండి దాచిపెట్టారు. ఫరో యొక్క ఆజ్ఞకు లోబడుట కంటే యదార్ధముగా దేవుని ఆజ్ఞకు లోబడుటకు వారు ఇష్టపడి, ఫరో ఆజ్ఞను లెక్కచేయలేదు. "మోషే పుట్టినప్పుడు అతని తల్లిదండ్రులు ఆ శిశువు సుందరుడై యుండుట చూచి, విశ్వాసమును బట్టి రాజాజ్ఞకు భయపడక, మూడు మాసములు అతని దాచిపెట్టెను" హెబ్రి. 11:23.

ఫరో యొక్క కుమార్తె మోషేను కనుగొని, అతనిపైన జాలిపడింది. ఆ బిడ్డను చూచినప్పుడు "ఫరో కుమార్తె ఆమెతో - ఈ బిడ్డను తీసికొనిపోయి నా కొరకు వానికి పాలిచ్చి పెంచుము, నేను నీకు జీతమిచ్చెదనని చెప్పగా, ఆ స్త్రీ ఆ బిడ్డను తీసుకొనిపోయి పాలిచ్చి పెంచెను. ఆ బిడ్డ పెద్దవాడైన తర్వాత ఆమె ఫరో కుమార్తె యొద్దకు అతని తీసికొని వచ్చెను. అతడు ఆమెకు కుమారుడాయెను. ఆమె - నీటిలోనుండి ఇతనిని తీసితినని చెప్పి అతనికి మోషే అను పేరు పెట్టెను" నిర్గమకాండము 2:9-10. అలాగు ఆ బిడ్డ రాజ కుమార్తె కుమారుడుగా రాజ మందిరములో పెరిగి పెద్దవాడైనాడు. హెబ్రి. 11:24-27 నందు ఇలా చదువగలము. "మోషే పెద్దవాడైనప్పుడు విశ్వాసమునుబట్టి ఐగుప్తు ధనముకంటే క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని యెంచుకొని అల్పకాలము పాపభోగము అనుభవించుట కంటే దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి, ఫరో కుమార్తె యొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు; ఏలయనగా అతడు ప్రతిఫలముగా కలుగబోవు బహుమానమందు దృష్టియుంచాడు. విశ్వాసమును బట్టి అతడు అదృశ్యుడైనవానిని చూచుచున్నట్లు స్థిరబుద్ధిగలవాడై, రాజాగ్రహమునకు భయపడక ఐగుప్తును విడిచిపోయెను" దేవుడు ఐగుప్తు నందు 40 సంవత్సరాల పాటు అన్ని విధ్యలలో మోషేను తర్ఫీదు చేసిన తర్వాత, మరల 40 సంవత్సరాల పాటు సేవకుడుగా తర్ఫీదునిచ్చి, అబ్రహాము, ఇస్సాకు, మరియు యాకోబులకు వాగ్దానము చేసిన వాగ్దాన భూమిని చేరుటకు ఇశ్రాయేలీయులను బానిసత్వము నుండి విడుదలచేసి మోషే ద్వారా నడిపించాడు.

ఈ బానిసత్వము వలన వారిలో విశ్వాసము మరియు విధేయత లోపించిన కారణముగా వారి యొక్క వాగ్దాన భూమిని చేరుకొనుటకు వారికి 40 సంవత్సరాల కాలము పట్టింది. దేవుని కృపను బట్టి వారికి ఆ వాగ్దాన భూమి ఇవ్వబడినప్పటికీ, దానిని స్వాధీనము చేసుకొనుటకు వారు శత్రువులతో పోరాడవలసివచ్చింది.

నేడు మానవుడు పాపములో బంధించబడియున్నారు. క్రీస్తు యొక్క రక్తము ద్వారా మనము పాపము నుండి విడుదల పొందుచున్నాము. మన విశ్వాసము మరియు విధేయత స్థిరముగా కొనసాగినట్లైతే మనకు వాగ్దానము చేయబడిన దేశము అనగా పరలోకము చేరుకోగలము. అందుకు మనము కూడా నిత్యము ఈ లోక జీవితములో శత్రువుతో పోరాడుచున్నాము.

**ప్రశ్నలు :**

**1.** మోషే ఒక బానిసగా జన్మించాడు కాని ఐగుప్తు రాజు ఫరో యొక్క మనుమడుగా పెరిగాడు.

a. .............. అవును  b. .............. కాదు

**2.** మోషే ఫరో యొక్క మనుమడుగా ఉండుటకు ఎందుకు ఇష్టపడలేదు.

ఎ. .............. మోషే కంటే ఇతర పిల్లలను ఫరో బాగాచూచుకొంటున్నాడు

బి. .............. మోషే పుట్టిన కుటుంబాన్ని ఫరో సరిగా చూడలేదు.

సి. .............. దేవుని యందు విశ్వాసము చేత

**3.** దేవుడు ఐగుప్తు బానిసలకు కానానును ఇచ్చినప్పటికి, ఆ వాగ్దాన భూమి కొరకు వారు ఏమి చేయలేదు.

a. .............. అవును  b. .............. కాదు

**4.** నేడు పాపములో ఉన్న మనుష్యులు కూడా, వాగ్దానము చేయబడిన ఆత్మసంబంధమైన దేశము, అనగా పరలోకము కొరకు వారు ఏమి చేయవలెను.

a. .............. దేవుని యందు రక్షణ పొందవలెను.

b. .............. మంచి పనులు చేయవలెను.

c. .............. a మరియు b

**5.** ఐగుప్తు బానిసత్వము నుండి ఇశ్రాయేలీయులను బయటకి తీసుకొచ్చుటకు దేవుడు మోషేని నియమించుటకు ముందు అతనికి ఐగుప్తులో 40 సం॥లు నేర్పించి మరియు మరలా 40 సం॥లు సేవకుడుగా ఉంచిన తర్వాత ఎన్నుకొన్నాడు.

a. .............. అవును  b. .............. కాదు

# విడుదల

## నిర్గమకాండము 13-14

## పాటము - 7

తగిన సమయములో మోషే తల్లి ఫరో కుమార్తె యొద్దకు మోషేని తీసుకువెళ్ళింది. (అపోస్తులుల కార్యములు 7:22-26). మోషే పెద్దవాడైనపుడు తాను ఒక ఐగుప్తీయుని యెడల చేసిన కార్యము వలన భయపడి ఫరో యొద్ద నుండి పారిపోయి మిద్యానుకు వెళ్ళాడు. నలభై సంవత్సరములు తాను అక్కడ గొర్రెల కాపరిగా తగ్గించుకున్నాడు, ఆ తర్వాత అబ్రహాము, ఇస్సాకు, మరియు యాకోబు సంతానము అనగా ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వము నుండి విడుదల చేయుటకు దేవుడు అతనిని సిద్దము చేసాడు. ఆ బానిసత్వము నేడు మన పాపమనే బానిసత్వమునకు గురుతుగా ఉన్నది. వారిని నాశనము చేయుటకు ముందు దేవుని మాటకు వారు లోబడుటకు దేవుడు పది అవకాశములను ఫరోకు మరియు ఐగుప్తీయులకు ఇచ్చాడు దేవుని శక్తిని ఫరో గుర్తించగలుగుచున్నాడు కాని ప్రతి అవకాశమును అతను తేలికగా తీసుకున్నాడు కనుక అంగీకరించలేదు. అతని యొక్క మొదటి సంతానము మరణించిన తర్వాత ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి వెళ్ళుటకు ఒప్పుకొన్నాడు. కాని వెంటనే మనస్సు మార్చుకొని వారిని మరల తిరిగి బానిసలుగా ఉంచుకొనుట కొరకు తరుముకుంటు వెళ్ళాడు.

ఇశ్రాయేలీయులు బయలుదేరి ఐగుప్తును దాటిన తర్వాత ఎర్ర సముద్రము యొద్దకు చేరారు. దేవునికి లోబడుట లేక తిరిగి బానిసత్వములోనికి వెళ్ళుట అనేది నిర్ణయించుకొనుటకు ఇశ్రాయేలీయులకు ఇది ఒక మంచి సమయం. ఫరో మరియు అతని సైన్యములన్నీ సముద్రపు నీటిలో సమాధి చేయబడిన సమయము నందు వారు బానిసత్వము నుండి విడుదల పొంది ఒక క్రొత్త జనముగా సముద్రపు ఆవలి వైపునకు చేరారు. ఇది పాపము నుండి మన యొక్క విడుదలను సూచిస్తుంది. శిలువ యొద్ద మనము ఒక నిర్ణయము తీసుకోవలసిన వారము. మరియు ఒక క్రొత్త సృష్టిగా మారుటకు మన పాపమును నీటి బాప్తీస్మములో పాతిపెట్టవలసియున్నది. పౌలు రోమా 6:3-7 నందు ఇలా చెప్పాడు, "క్రీస్తు యేసులోనికి బాప్తీస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తీస్మము పొందితిమని మీరెరుగరా?

కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి ఎలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు, మనము బాప్తీస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము. ఏమనగా మనమికను పాపునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా సిలువవేయబడెనని యెరుగుదుము."

నాడు ఇశ్రాయేలీయుల బానిసత్వపు చెర నుండి విడుదల కలిగించుటలో ఎర్రసముద్రము వద్ద కార్యము జరిగింది. దానిని పోలి నేడు మానవులందరికి వారి పాపముల నుండి విడుదల కలుగుటకు శిలువ యొద్ద కూడ కార్యము జరిగినది. ఇప్పుడు క్రీస్తు నందు రక్షణ పొందినవారు ఆయనతో ఐక్యపరచబడియున్నాము.

వారి యొక్క విశ్వాసము బలహీనమైనందున వారు వెంటనే కనాను దేశమునకు వెళ్ళలేక పోయారు. వారు యెహోషువా, మరియు కాలేబుల యొక్క నడిపింపును వ్యతిరేకించి దేవుని యందు నమ్మకముంచలేదు. దాని ఫలితముగా, వారు వాగ్దాన దేశమునకు దగ్గరగానే అరణ్యములో నలభై సంవత్సరములు సంచరించాల్సి వచ్చింది, మరియు అందరూ ఆ వాగ్దాన భూమిలో ప్రవేశించి లేకపోయారు. వారిలోని యెహోషువ, కాలేబు తప్ప, పురుషులందరు చనిపోయేంత వరకు వారు వారి యొక్క వాగ్దాన దేశములోనికి అనుమతించబడలేదు. మరియు మోషే వారిని కనానులోనికి నడిపించుటకు దేవుడు తిరస్కరించాడు. అతనికి బదులుగా మోషే యొక్క విశ్వాస పాత్రుడైన యెహోషువాను దేవుడు నియమించాడు. వారు దేవుని యందు విశ్వాసము ఉంచినందున మరియు లోబడినందువలన, దేవుడు వారిని వారి వాగ్దాన దేశములో ప్రవేశింపజేసాడు. మనము కూడా దేవుని యందు విశ్వాసముంచి మరియు దేవునితో సమాధాన పడిన యెడల మన వాగ్దాన దేశము, అనగా పరలోకము చేరగలము.

ప్రశ్నలు :

1. బానిసత్వపు బాధ నుండి ఇశ్రాయేలీయులను విడుదల చేయుటలో మోషే దేవుని కొరకు ఎదురు చూడకుండా తనే సొంత నిర్ణయముతో విడుదల చేయాలనుకున్నాడు.

a. .............. అవును b. .............. కాదు

2. మరణము మరియు నాశనము నుండి తప్పించుకొనుటకు దేవుడు ఫరోకు అవకాశము ఇవ్వలేదు.

a. .............. అవును b. .............. కాదు

3. దేవుని యందు ఇశ్రాయేలీయులు కలిగిన విశ్వాసమును బట్టి దేవుడు వారిని ఎర్ర సముద్రపు నీటిలో నుండి నడిపించి మరియు ఆవలి వైపున ఒక క్రొత్త జనముగా చేర్చాడు.

a. .............. అవును b. .............. కాదు

4. వాగ్దాన దేశమును చేరిన తర్వాత ఇశ్రాయేలీయులు ఎవరియందు నమ్మకముంచారు.

a. .............. యెహోషువా మరియు కాలేబు.

b. .............. వారి సొంత సామర్ధ్యము

5. మోషేను దేవుడు ఎంత వరకు అనుమతించాడు.

a. .............. వాగ్దాన దేశమునకు ఇశ్రాయేలీయులను నడిపించుటకు

b. .............. వాగ్దాన దేశములో ప్రవేశించాడు కాని యెహోషువాను నడిపించుచున్నాడు.

c. .............. చూసాడు కాని వాగ్దాన దేశములో ప్రవేశించలేదు.

# రాతి పలకల మీద నిబంధన

## నిర్గమకాండము 19-20

## పాటము - 8

అనేక సంవత్సరములకు ముందు దేవుడు అబ్రహాామునకు వాగ్దానము చేసిన దానిని జరిగించుటకు దేవుడు అనేక అద్భుతముల ద్వారా ఇశ్రాయేలీయులను ఆశీర్వదించాడు, లక్షల మంది బానిస ప్రజలను వాగ్దాన భూమిని చేరుకొనుటకు నడిపించుట వాటిలో ఉన్నతమైనది.

దేవుడు అబ్రహాముతో చేసిన వాగ్దానము నుండి సుమారు నాలుగు వందల సంవత్సరముల తర్వాత మరియు వారు ఐగుప్తు నుండి బయలుదేరిన మూడు నెలల తర్వాత వారు సీనాయి పర్వతము యొద్ద విడిది చేసారు. అక్కడే దేవుడు వారికి ప్రత్యక్షమైనాడు, తన ఆజ్ఞలను మోషేకి తెలియజేసాడు. "అప్పుడు యెహోవా మోషేతో ఇట్లనెను "నీవు కొండ యెక్కి నా యొద్దకు వచ్చి అచ్చటనుండుము, నీవు వారికి బోధించునట్లు నేను వ్రాసిన ఆజ్ఞలను ధర్మశాస్త్రమును, రాతిపలకలను నీకిచ్చెదననగా" నిర్గమకాండము 24:12, వీటినే మనము నిర్గమకాండము 20:3-17 నందు లిఖించబడిన క్రింది పది ఆజ్ఞలతో పోల్చవచ్చును.

1. "నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు".

2. "పైన ఆకాశమందేగాని క్రింద భూమియందేగాని భూమి క్రింద నీళ్ళయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; ఏలయనగా నీ దేవుడైన యెహోవానగు నేను రోషముగల దేవుడను, నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించుచు; నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యితరముల వరకు కరుణించువాడనై యున్నాను".

3. "నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరించకూడదు; యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరించువానిని నిర్దోషిగా ఎంచడు".

4. "విశ్రాంతిదినము పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచు కొనుము. ఆరు దినములు నీవు కష్టపడి నీ పని అంతయు చేయవలెను. ఏడవ దినమున నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతిదినము, దానిలో నీవైనను నీ కుమారుడైనను నీ

కుమార్తెయైనను నీ దాసుడైనను నీ దాసియైనను నీ పశువైనను నీ యిండ్లలో నున్న పరదేశియైనను ఏ పనియు చేయకూడదు. ఆరు దినములలో యెహోవా ఆకాశము, భూమియు సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి, యేడవ దినమున విశ్రమించెను;అందుచేత యెహోవా విశ్రాంతి దినమును ఆశీర్వదించి దాని పరిశుద్ధపరచెను."

5. "నీ దేవుడైన యెహోవా నీకనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తల్లిని నీ తండ్రిని సన్మానింపుము".

6. "నరహత్యచేయకుడదు",

7. "వ్యభిచరించకూడదు"

8. "దొంగిలకూడదు",

9. "నీ పొరుగువాని మీద అబద్ధసాక్ష్యము పలుక కూడదు"

10. "నీ పొరుగువాని యిల్లు ఆశింప కూడదు నీ పొరుగువాని భార్యనైనను అతని దాసునైనను అతని దాసినైనను అతని యెద్దునైనను అతని గాడిదనైనను నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు అని చెప్పెను".

వీటిని మరలా చదవండి. నియమాలు, సూచనలు, ఆజ్ఞలు చేయవలసినవి మరియు చేయకూడని పనులను వాటిలో గుర్తించగలము. క్షమాపణ లేదా విశ్వాసములను గూర్చి ఏదైనా ఆజ్ఞ చెప్పబడినట్లు నీవు కనుగొన్నావా? మానవుని యొక్క హృదయము, మనస్సు మరియు వైఖరిని గూర్చి ఒకటి లేదా రెండు ఆజ్ఞలు మాత్రమే ఉన్నట్లు గుర్తించావా? ఈ నిబంధన మనలను క్రీస్తు నొద్దకు తెచ్చుటకు కూర్చబడినది మరియు హెబ్రి పత్రికలో చెప్పబడినట్లు ఇది ఒక క్రొత్త నిబంధనతో అనగా దుష్టత్వమునకు క్షమాపణ నిబంధనతో పునరుద్ధరించబడినది. "ఏలయనగా ఆ మొదటి నిబంధన లోపములేనిదైతే రెండవ దానికి అవకాశముండనేరదు. అయితే ఆయన ఆక్షేపించి వారితో ఈలాగు చెప్పుచున్నాడు "ప్రభువు ఇట్లనెను - ఇదిగో ఒక కాలము వచ్చుచున్నది. అప్పటిలో ఇశ్రాయేలు ఇంటివారితోను యూదా ఇంటివారితోను నేను క్రొత్త నిబంధన చేయుదును. అది నేను ఐగుప్తుదేశములో నుండి వీరి పితరులను వెలుపలికి రప్పించుటకై వారిని చెయ్యి పట్టుకొనిన దినమున వారితో నేను చేసిన నిబంధనవంటిది గాదు. ఏమనగా - వారు నా నిబంధనలో

నిలువలేదు గనుక నేను వారిని అలక్ష్యము చేసితినని ప్రభువు చెప్పుచున్నాడు" (హెబ్రి. 8:7-9).

"ఆ దినములైన తర్వాత ఇశ్రాయేలు ఇంటివారితో నేను చేయబోవు నిబంధన యేదనగా, వారి మనస్సులో నా ధర్మవిధులను ఉంచెదను వారి హృదయముల మీద వాటిని వ్రాయుదును నేను వారికి దేవుడనై యుందును వారు నాకు ప్రజలైయుందురు. వారిలో ఎవడును ప్రభువును తెలుసుకొనుడని తన పట్టణస్థునికైనను తన సహోదరునికైనను ఉపదేశము చేయడు వారిలో చిన్నలు మొదలుకొని పెద్దల వరకు అందరును నన్ను తెలిసికొందురు. నేను వారి దోషములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొననని ప్రభువు సెలవిచ్చుచున్నాడు" హెబ్రి. 8:10-12.

"ఆయన క్రొత్త నిబంధన అని చెప్పుటచేత మొదటిది పాతదిగా చేసియున్నాడు. ఏది పాతగిలి ఉడిగిపోవునో అది అదృశ్యమగుటకు సిద్ధముగా ఉన్నది" హెబ్రి. 8:13.

"మీరు పాపమునకు దాసులైయుంటిరి గాని యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయపూర్వకముగా లోబడినవారై, పాపము నుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి" రోమా. 6:17.

"విశ్వాసము వెల్లడికాకమునుపు, ఇక ముందుకు బయలుపరచబడబోవు విశ్వాసమవలంబింపవలసిన వారముగా చెరలో ఉంచబడినట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. అయితే విశ్వాసము వెల్లడియాయెను గనుక ఇక బాలశిక్షకుని క్రింద ఉండము" (గలతి. 3:23-25).

"మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా, దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మన మీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దాని మీద చేవ్రాతను తుడిచివేసి, మనకిక అడ్డములేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధములన్నిటిని క్షమించి, ఆయనతో కూడ మిమ్మును జీవింపచేసెను; ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి, సిలువచేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను" కొలస్సీ. 2:13-14.

"దేవుని యొక్క మిక్కిలి ప్రేమ మరియు ఆయన కృపచేత మనకు ఆయన కుమారుని యొక్క నిష్కళంకమైన రక్తముతో బలియాగము సమర్పించబడినది.

క్రీస్తు యొక్క మరణము ఒక "క్రొత్త నిబంధన"ను ఏర్పరచి, ఆయనకు లోబడి, మారుమనస్సు పొంది, మరియు వారి పాపములో నుండి క్షమాపణను పొందుటకు అవకాశము కలిగించాడు" హెబ్రీ. 9:16-28.

కనుక, "స్వాతంత్ర్యము ఇచ్చు నియమము చొప్పున తీర్పు పొందబోవువారికి తగినట్టుగా మాటలాడుడి; అలాగుననే ప్రవర్తించుడి. కనికరము చూపనివాడు కనికరములేని తీర్పు పొందును; కనికరము తీర్పును మించి అతిశయపడును" యాకోబు 2:12-13.

## ప్రశ్నలు :

1. దేవుడు మోషేను పిలిచి కొండమీద పది ఆజ్ఞలను
   a. .............. యూదులకు మరియు అన్యులకు ఇచ్చాడు.
   b. .............. నిత్యము ఉండుటకు ఇశ్రాయేలీయులకే ఇచ్చాడు.
   c. .............. క్రొత్త నిబంధనతో పునరుద్ధరించే వరకు ఇచ్చాడు.

2. పది ఆజ్ఞలు అనగా ధర్మ శాస్త్రము విశ్వాసము నొద్దకు మనలను తెచ్చే బాలశిక్షకుడు లేదా ఉపాధ్యాయుడు.
   a. .............. అవును b. .............. కాదు

3. లోపము కలిగిన ఆ మొదటి నిబంధనకు బదులుగా రెండవ నిబంధన అనగా దేనిని గూర్చి చెప్పబడినది.
   a. .............. క్రొత్త నిబంధన
   b. .............. పాత నిబంధన
   c. .............. రెండు నిబంధనలు

4. మోషే ధర్మశాస్త్రము పాప క్షమాపణ, రక్షణ కొరకు ఇవ్వబడినది.
   a. .............. అవును b. .............. కాదు

5. దేవుడు ధర్మశాస్త్రమును క్రీస్తు మరణములో శిలువకు మేకులతో కొట్టడము వలన "దాని పైని చేవ్రాతను" తుడిచివేసాడు.
   a. .............. అవును b. .............. కాదు

# దేవుని హృదయానుసారుడు

## 1 సమూయేలు 16 - 2 సమూయేలు 7

### పాటము - 9

ఐగుప్తు బానిసత్వము నుండి విడుదల పొంది మరియు పాలు,తేనెలు ప్రవహించు దేశమును స్వాధీనము చేసుకొన్న తర్వాత, దేవుని చేత ఎన్నుకొనబడిన న్యాయాధిపతులు ఇశ్రాయేలీయులను పరిపాలించారు కాని పొరుగు దేశాలవలే ఉండుటకు ఇశ్రాయేలీయులు కోరుకొన్నారు. దేవుడు వారికి రాజుగా ఉండుటకు వారు దేవుని తిరస్కరించారు. కనుక దేవుడు వారికి రాజుగా సౌలును ఇచ్చాడు. ప్రజలు ఎలాకోరుకొన్నారో ఆ విధముగా అతను వారిని పాలించాడు. దేవునికి లోబడిన సేవకుడిగా కాకుండా, తన సొంత ఆలచోనల చేత పరిపాలించాడు. కనుక దేవుడు అతనిని తొలగించి, సమూయేలును పంపించి దేవునికి లోబడినవాడైన దావీదును రెండవ రాజుగా అభిషేకించాడు. సౌలు దావీదుపై కోపపడి అనేక సార్లు దావీదును ఒక సాధారణ నేరస్థుడిలా తరిమి చంపుటకు వెతుకుచున్నందున, అతని నుండి తప్పించుకొనుటకు దావీదు పారిపోవలసి వచ్చింది. అయినప్పటికీ, "దేవునిచేత అభిషేకించబడిన వాడని" ఎంచి దావీదు, సౌలునకు ఏ హానీ చేయలేదు. సౌలు మరణించిన తర్వాత దావీదు రాజైనాడు. దావీదును గూర్చి దేవుడు ఇలా చెప్పాడు: "తరువాత అతనిని తొలగించి దావీదును వారికి రాజుగా ఏర్పరచెను. మరియు ఆయన, నేను యెష్షయి కుమారుడైన దావీదును కనుగొంటిని; అతడు నా యిష్టానుసారుడైన మనుష్యుడు, అతడు నా ఉద్దేశములన్నియు నెరవేర్చునని చెప్పి అతనిని గూర్చి సాక్ష్యమిచ్చెను" అపోస్తలుల కార్యములు 13:22-23.

ఒక సందర్భములో దావీదు మరియు అతని మనుష్యులు చాలా ఐశ్వర్యవంతుని సమూహము మధ్యలో ఉన్నారు మరియు వారు అతనిని రక్షిస్తూ, చాలా గౌరవంగా చూచుకొంటున్నారు, ఏ మాత్రం అతని సేవకులకు చెందినవాటిని తీసుకొనకుండా ఉన్నారు. తర్వాత దావీదు, అతని మనుష్యులు ఆకలిగొని యుండగా, దావీదు ఆహారము కొరకు నాబాలు సహాయము కొరకు మనవి చేసికొన్నాడు, కాని నాబాలు, అతని విషయాలు ఎరిగినవాడై, అగౌరపరచి, మరియు దురుసుగా అతని మనవి తిరస్కరించాడు. దావీదు కోపపడ్డాడు, ఇతనిని చంపాలనుకొన్నాడు, కాని

మారు మనస్సు పొందాడు. దేవుడే అతనికి తీర్పు తీర్చాలనుకొన్నాడు.

దావీదు జీవితములో అన్ని విషయములు దైవికమైనవి కావు. సైన్యముతో కలిసి యుద్ధమునకు వెళ్ళకుండా ఇంటియొద్దనే ఉన్నాడు. అప్పుడు ఒక అందమైన స్త్రీని చూచి ఆమెతో వ్యభిచరించాడు. అతని వలన ఆమె గర్భము ధరించినదని తెలుసుకొని, తన పాపమును కప్పుకొనుటకు, ఆమె భర్తను చంపుటకు సైన్యమునకు ఆజ్ఞ ఇచ్చాడు. ఎంత ఘోరం? అవును! ఇది దేవుని సంతోషపరచడమా? కాదు! దావీదు మాంసయుక్తమైన కోరిక చేత ఈడ్వబడ్డాడు మరియు శోధింపబడి పాపమునకు అది కారణమైనది. ఈ పాపము గూర్చి దావీదు చాలా చింతించాడు, దేవుని సేవకుడైన నాతాను దావీదును ఎదుర్కొన్నపుడు, అతను తన చెడుతనమును. ఒప్పుకొని, మారుమనస్సు పొంది మరియు క్షమాపణ కోరుకొన్నాడు. అతను క్షమించబడినప్పటికీ, ఇంకను ఆ పాపభరితమైన కార్యము ఫలితమును అనుభవిస్తూనే ఉన్నాడు. “నా హృదయానుసారుడు” అని దేవుడు దావీదును గూర్చి చెప్పడము ద్వారా, అతని హృదయ వైఖరిని, అతని వేదనను మరియు దేవునితో సమాధానపడుటకు క్షమాపణ కోరుటకు అతని యొక్క కోరికను బట్టి దేవుడు తన హృదయానుసారుడని చెప్పాడు. నేడు ప్రతి ఒక్కరి పరిస్థితి ఇదే. మనమందరము పాపము చేసాము, పాపము యెడల మన వైఖరి మార్పునొంది మరియు దేవునితో సమాధానపడుట అవసరమైయున్నది. ఆయన రాజ్యమునకు అంతముండదని, యేసుక్రీస్తును ఉద్దేశించి, దేవుడు దావీదుతో అతని సంతానములో నుండి ఒకరు అతని సింహాసనముపైన నిత్యము కూర్చొంటాడని వాగ్దానము చేసాడు.

దావీదు మరియు అబ్రహాములతో దేవుడు చేసిన వాగ్దనమైన క్రీస్తు, పాపము లేకుండా, మరియు దేవునికి లోబడినవాడుగా, మన కొరకు తన జీవితమును ఇచ్చుటకు ఇష్టపడినాడు, నెరవేర్చాడు. క్రీస్తు పరలోకము నుండి భూలోకమునకు శరీరధారియై వచ్చి, మనుష్యకుమారునిగా, దేవుని పరిశుద్ధునిగా లోకములో జీవించి దేవుని ప్రణాళికలోని పనిని భూమి మీద జరిగించుటయే దేవుని సంకల్పము మరియు ఆయన దావీదు కుమారుడుగా పిలువబడ్డాడు.

ప్రశ్నలు :

1. సౌలును దేవుడు ఇశ్రాయేలీయులకు రాజుగా నియమించినందుకు, దావీదు అతనికి హానిచేయుటకు తిరస్కరించాడు మరియు అతనికి హానిచేస్తే దేవున్ని అగౌరవపర్చినట్లని భావించాడు.
   a. ............. అవును   b. ............. కాదు

2. దేవుని హృదయానుసారుడైన వ్యక్తి అనగా
   a. ............. దేవుని నియమమును మరియు ఆజ్ఞలను బోధించువాడు.
   b. ............. దేవుని ప్రజలను నడిపించుటలో బలమైనవాడు
   c. ............. మంచి వాటిని చేయుటకు ఇష్టపడి మరియు అతను చేసిన పాపకార్యములను సరిచేసుకొనువాడు.

3. దావీదు మనకు ఇందులో ఒక మంచి ఉదాహరణ
   a. ............. ఒక బలమైన రాజు
   b. ............. పాపము లేని దావీదు కుమారుడుగా యేసు పిలుబడునట్లు అతను పాపము చేయలేదు.
   c. ............. త్వరగా మారుమనస్సు పొంది మరియు అతని పాపమును బట్టి దేవుని క్షమాపణను కోరాడు.

4. దావీదు యొక్క పనులన్నిటిలో దేవుడు సంతోషించాడు.
   a. ............. అవును   b. ............. కాదు

5. యేసు భూలోకములో ఉన్నప్పుడు తనను తాను ఎవరి కుమారుడుగా తెలియపరిచాడు.
   a. ............. దేవుని కుమారుడు - మనుష్యకుమారుడు
   b. ............. మరియమ్మ - యోసేపు కుమారుడు
   c. ............. రాజుల కుమారుడు

# ప్రవచనముల నెరవేర్పు

## పాటము - 10

పితరుల యుగముగా పిలువబడుచున్న కాలములో దేవుడు ఆదాము, నోవాహు, అబ్రహాము, ఇస్సాకు మరియు యాకోబులతో నేరుగా మాటలాడినాడు. ఇశ్రాయేలు జనాంగమును స్థాపించినపుడు మోషే, యెహోషువ మరియు వారి న్యాయాధిపతులతో మాటలాడినాడు. సమూయేలు న్యాయాధిపతిగా ఉన్న రోజులలో ఇశ్రాయేలు ప్రజలు, ఇతర రాజ్యములవలె వారికి ఒక రాజు కావాలని తిరుగుబాటు చేసారు. దేవుడు వారికి రాజులను ఏర్పరిచాడు. రాజుల పరిపాలనా కాలములో దేవుడు తన సందేశమును కొందరి మనుష్యుల ద్వారా మాటలాడినాడు. వారిని ప్రవక్తలని అంటున్నాము. ప్రవక్తలందరు దేవుని సందేశమును ఇశ్రాయేలు జనాంగమునకు తెలియజేసారు. కాని రాబోయే మెస్సయను గూర్చి కొందరు ప్రవక్తలు మాత్రమే ప్రవచించారు. అయితే అనేక వందల సంవత్సరాల కాలములో అనేక ప్రవక్తల ద్వారా అనగా సుమారు 50 కంటే ఎక్కువైన ప్రవచనాలు మెస్సయ్యను గూర్చి చెప్పబడినవి. అవి అన్నియు యేసు చేత నెరవేర్చబడినాయి. క్రొత్త నిబంధనలో నెరవేరిన ప్రవచనాలలో కొన్నిటిని క్రింద ఇవ్వబడినవి.

| ప్రవచనము | నెరవేర్పు |
|---|---|
| మలాకీ 3:1 ఇదిగో నాకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై నేను నా దూతను పంపుచున్నాను మీరు వెదకుచున్న ప్రభువు అనగా మీరు కోరునిబంధన దూత తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును. | మత్తయి 2:2 రాజైన హేరోదు దినములందు యూదయ దేశపు బెత్లెహేములో యేసు పుట్టిన పిమ్మట, ఇదిగో తూర్పు దేశపు జ్ఞానులు యెరూషలేముకు వచ్చి యూదుల రాజుగా పుట్టినవాడు ఎక్కడ ఉన్నాడు? తూర్పు దిక్కున మేము ఆయన నక్షత్రమును చూచి ఆయనను పూజింప వచ్చితిమని చెప్పిరి. |
| ఆదికాండము 49:10 షిలోహు వచ్చువరకు, యూదా యొద్ద నుండి దండము తొలగదు అతని కాళ్ల మధ్యనుండి రాజదండము తొలగదు ప్రజలు అతనికి విధేయులై యుందురు. | లూకా 3:33 నయస్సోను,అమ్మీనాదాబుకు, అమ్మీనాదాబు అరాముకు, ఆరాము ఎస్రోముకు, ఎస్రోము పెరెసుకు, పెరెసు యూదాకు |

| | |
|---|---|
| **యిర్మీయా 23:5** యెహోవా ఇలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు- రాబోవు దినములలో నేను దావీదునకు నీతి చిగురును పుట్టించెదము, అతడు రాజై పరిపాల చేయును; అతడు వివేకముగా నడుచుకొనుచు కార్యము జరిగించును, భూమి మీద నీతి న్యాయములను జరిగించును. | **మత్తయి 1:18** యేసుక్రీస్తు జనన విధమెట్లనగా, ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె పరిశుద్ధాత్మవలన గర్భవతిగా ఉండెను. |
| **యెషయ 7:13** అతడు - ఈలాగు చెప్పెను, దావీదు వంశస్థులారా, వినుడి; మనుష్యులను విసికించుట చాలదనుకని నా దేవుని కూడ విసికింతురా? | **మత్తయి 1:1** అబ్రహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసుక్రీస్తు వంశావలి. |
| **మీకా 5:2** బేత్లెహేము ఎఫ్రాతా, యూదావారి కుటుంబములలో నీవు స్వల్పగ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును; పురాతన కాలము మొదలుకొని శాశ్వత కాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను | **మత్తయి 21:6-7** శిష్యులు వెళ్లి యేసు తమ కాజ్ఞాపించిన ప్రకారము చేసి ఆ గాడిదను, దాని పిల్లను తోలుకొని వచ్చి వాటి మీద తమ బట్టలు వేయగా ఆయన బట్టల మీద కూర్చుండెను |
| **జెకర్యా 9:9** సీయోను నివాసులారా, బహుగా సంతోషించుడి; యెరూషలేము నివాసులారా, ఉల్లాసముగా ఉండుడి; నీ రాజు నీతిపరుడును రక్షణగలవాడును దీనుడునై, గాడిదను గాడిద పిల్లను ఎక్కి నీ యొద్దకు వచ్చుచున్నాడు | **మత్తయి 27:26** అప్పుడతడు వారు కోరినట్లు బరబ్బను వారికి విడుదల చేసి యేసును కొరడాలతో కొట్టించి సిలువవేయనప్పగించెను. |
| **యెషయ 53:5** మన అతిక్రమక్రియలను బట్టి అతడు గాయపరచబడెను, మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. | **మత్తయి 27:12-14** ప్రధాన యాజకులును పెద్దలును ఆయనమీద నేరము మోపినప్పుడు ఆయన ప్రత్యుత్తరమేమియు ఇయ్యలేదు. కాబట్టి పిలాతు - నీ మీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీవు వినలేదా? అని ఆయనను అడిగెను. అయితే ఆయన ఒక మాటకైనను అతికిని ఉత్తరమియ్యలేదు గనుక అధిపతి మిక్కిలి ఆశ్చర్యపడెను. |
| **యెషయ 53:7** అతడు దౌర్జన్యము నొందెను బాధింపబడినను అతడు నోరు తెరులేదు వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు | **మత్తయి 27:57-58** యేసు శిష్యుడుగానున్న అరిమతయియ యోసేపు అను ఒక ధనవంతుడు సాయంకాలమైనప్పుడు వచ్చి |

కత్తిరించువానియెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు.

యెషయ 53:9 అతడు మరణమైనప్పుడు భక్తిహీనులతో అతనికి సమాధి నియమింపబడెను. ధనవంతునియొద్ద అతడు ఉంచబడెను నిశ్చయముగా అతడు అన్యాయమేమియు చేయలేదు అతని నోట ఏ కపటమును లేదు.

పిలాతు నొద్దకు వెళ్లి, యేసు దేహమును తనకిమ్మని అడుగగా, పిలాతు దానిని అతని కప్పగింప నాజ్ఞాపించెను.

మత్తయి 27:50 యేసు మరల బిగ్గరగా కేక వేసి ప్రాణము విడిచెను.

## ప్రశ్నలు :

1. విమోచకుని గూర్చి ఏ ప్రవచనమును లేదు
   a. ............. అవును b. ............. కాదు

2. మెస్సయ్యను గూర్చి యెషయ మాత్రమే ప్రవచించాడు.
   a. ............. అవును b. ............. కాదు

3. నజరేయుడైన యేసు క్రీస్తునందు నెరవేరిన ప్రవచనము
   a. మలాకీ 6:10; b. నిర్గమ. 10:15;
   c. యెషయ 53:5; d. యెషయ 2:19;

4. ఆదాము, నోవాహు, అబ్రహాము మరియు దావీదులతో దేవుడు నేరుగా మాటలాడినాడు.
   a. ............. అవును b. ............. కాదు

5. దేవుడు రాజుల ద్వారా ప్రవక్తలతో తన సందేశమును తెలియజేసాడు.
   a. ............. అవును b. ............. కాదు